క్లుప్తంగా

నేడు ప్రత్యేక పూజలు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఉమా రామలింగేశ్వర ఆలయంలో నేడు(శుక్రవారం) ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు విఘ్నేశ్వర పూజా, 10 గంటలకు ఏకదశ పూర్వక రుద్రాభిషేకం, మధ్యాహ్నం రెండు గంటలకు మారేడు పత్రులతో లక్షబిల్వార్చణ పూజ, సాయంత్రం ఐదు గంటలకు రుద్రహోమం, 5.30 నిమిషాలకు జ్యోతిర్ లింగార్చన, ఆరు గంటలకు అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ములుగు రూరల్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలోని బండారుపల్లి సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. బండారుపల్లి గ్రామానికి చెందిన దిలీప్, అనిల్ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై వస్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో దిలీప్‌కు తీవ్రగాయాలు కాగా అనిల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు ఇరువురిని ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం



వాజేడు: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే కార్యక్రమాన్ని గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రారంభించారు. మండలంలో మొత్తం 8650 కుటుంబాల వివరాలను ఎన్యుమరేటర్లు సేకరించారు. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందు పర్చే కార్యక్రమాన్ని ప్రారంభించి 200 కుటుంబాల వివరాలను పొందుపర్చారు. ఈ నెల 30 వరకు అన్ని కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది.

చెరువులో పడి వ్యక్తి మృతి



రామ్మూర్తి మృతదేహం

వాజేడు: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన లొడిగె రామ్మూర్తి(55) గురువారం చెరువులో పడి మృతి చెందాడు. ఎస్సై రుద్రారపు హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన లొడిగె రామ్మూర్తి, వాసం కృష్ణయ్య, మడె ధర్మరాజులతో కలిసి గ్రామం చివరన ఉన్న చెరువుకు చేపల వేట కోసం వెళ్లారు. లొడిగె రామ్మూర్తి ప్రమాదశాత్తు చెరువులో మునిగిపోయాడు. గ్రామస్తులు చెరువులో గాలించి రామ్మూర్తి మృతదేహం బయటకు తీశారు. మృతుడి కుమారుడు మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


ఆర్థిక ఇబ్బందులతో ఉపాధ్యాయుడి ఆత్మహత్య



బుచ్చయ్య మృతదేహం

వాజేడు: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని కోయ వీరాపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వాజేడు ఎస్సై హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కోయవీరాపురం గ్రామానికి చెందిన చాప బుచ్చయ్య(55) ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తాయి. దీంతో సమీపంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేయడంతో గుర్తించిన కుటుంబ సభ్యులు ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. బుచ్చయ్య భార్య రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళపై పిచ్చికుక్క దాడి



వాజేడు: పిచ్చికుక్క దాడిలో మహిళకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని నాగారం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చిడెం పార్వతి ఇంటి నుంచి బయటకు రాగానే కాలుపై గాయపర్చింది. దీంతో గ్రామంలోని బండలగూడెం వాడకు చెందిన స్థానికులు కర్రలు పట్టుకుని కుక్కలను ఊరిలోకి రాకుండా తరిమికొట్టారు. గ్రామంలో పిచ్చికుక్కల బెడద లేకుండా చేయాలని గ్రామ పంచాయతీ వారు కోరారు.

షాపులను తొలగించాలి

భూపాలపల్లి అర్బన్: ప్రధాన రహదారుల వెంట ఉన్న మటన్, చికెన్ షాపులను తొలగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి



ఎస్ఎస్ తాడ్వాయి: బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ కేశవరావు, తదితరులు



వాజేడు: ప్రశంస పత్రాలను అందజేస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు



ఏటూరునాగారం: ప్రశ్నపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ మల్లయ్య, ఉపాధ్యాయులు

ఎస్ఎస్‌తాడ్వాయి: పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి పోటీలు నిర్వహించినట్లు మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ రేగ కేశవరావు అన్నారు. గురువారం జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో యూటీఎఫ్ సహకారంతో మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లోని జెడ్పీ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి ప్రతిభ పరీక్షలకు మండలంలోని విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను యూటీఎఫ్ మండల అధ్యక్షుడు పాపారావు ఎంఈఓ కేశవరావుతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, రజిత, శంకర్, శ్రీనివాస్, చంద్రమౌళి, ఎండి రహీం, అశోక్ యుగంధర్, భుజంగరావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఏటూరునాగారం: విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరై పరీక్షలు రాస్తే వారిలో విజ్ఞానం పెరుగుతుందని ఎంఈఓ కొయ్యడ మల్లయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో మేధాశక్తి పెరగాలంటే చదవడం, రాయడం రావాలన్నారు. జిల్లా పరిషత్ విభాగం జెడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం నుంచి హాసిని, శ్రీలవ్య, రక్షిత, శ్రీలవ్య, రక్షిత ప్రైవేట్ స్కూల్ నుంచి ప్రణతి, రాజేశ్వరి, కార్తీక్, రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన రిషిత, రిషిక, శ్రీజ, ఉపాధ్యాయులు కొర్ర రాజన్న, సమ్మయ్య, నాగరాజు, కిరణ్, మల్లయ్య, శ్రావణ్ పాల్గొన్నారు.

వాజేడు: చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో వాజేడుకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. వీరికి ప్రశంస పత్రాలను ఎంఈఓ వెంకటేశ్వర్లు, హెచ్ఎం ఆనందరావు, స్వరూప్ సింగ్ అందించారు.

సాగు భూములకు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న కొమురం ప్రభాకర్

గోవిందరావుపేట: దశాబ్దాలుగా ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని ఐటీడీఏ పెసా సమన్వయకర్త కొమురం ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని మొట్లగూడెం గ్రామ పంచాయతీలో గిరిజనుల గ్రామకుల పెద్ద కోటే కృష్ణారావు అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. అటవీ, రెవెన్యూ వివాదంతో నిరుపేదలు నష్టపోతున్నారని, రెండు శాఖలకు చెందిన అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి పట్టాలివ్వాలి అని గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరివికాసం పథకం ద్వారా గిరిజనులకు బోర్లు వేయలన్నారు. గత సంవత్సరం వరదలతో పంట పొలాల్లో వేసిన ఇసుక మేటలను తొలగించాలని కోరారు. 8ఎజెండా అంశాలపై పెసా గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని తెలిపారు. అనంతరం తహసీలార్ సృజన్ కుమార్ మాట్లాడుతూ భూ మాతలో పట్టాలు చేస్తామని తెలిపారు. అనంతరం అటవీ ఎఫ్ఎస్ఓ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తీర్మానం చేసుకోవాలన్నారు. ఫారెస్ట్ శాఖ నుంచి ఎలాంటి అడ్డంకులు తలపెట్టమని తెలిపారు. గ్రామసభ తీర్మానాన్ని గౌరవిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సృజన్ కుమార్, ఎఫ్ఎస్ఓ ప్రభాకర్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, పెసా ఉపాధ్యాక్ష, కార్యదర్శులు, పంచాయితీ కార్యదర్శి, పెసా మొబిలైజర్ శశి కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



దాడుల్లో పాల్గొన్న పోలీసులు

ములుగు రూరల్: మండలంలోని రాంనగర్‌తండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై–3 లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించి గుడుంబా తయారు చేస్తున్న ఐదుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 20 కేజీ బెల్లం, 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని సుమారు 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. దాడుల్లో గుగలోత్ స్వరూప, భూక్య శ్రీరామ్, అజ్మీరా అనిల్, పాల్తీయా తారా, లావేడ్యా శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకొని నిందితులను ఎక్సైజ్‌శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. గుడుంబా తయారీ, అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని అన్నారు.

ప్రభుత్వ విద్యావ్యవస్థను మెరుగుపర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వెంకటాపురం(కె): ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థను మెరుగు పరచాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం తాటి రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీలో అందరికి నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు లేక నాణ్యమైన విద్యను అందించలేక పోతున్నారని తెలిపారు. ఆలుబాక పంచాయతీలోని ముత్తారం, కలిపాక గ్రామాల్లో మూడు నెలలుగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కుర్సం ముత్తయ్య, కుంజా సంతోష్, మడకం ప్రసాద్, అర్జున్, సూరిబాబు తదితరులు ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



వాజేడు: గర్భిణిని పరీక్షిస్తున్న డాక్టర్ యోషిత



కన్నాయిగూడెం: ఆశ్రమ పాఠశాలలో..

కన్నాయిగూడెం: వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంసీహెచ్ డాక్టర్ గిరి అన్నారు. మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో స్థానిక డాక్టర్ అభినవ్ ఆదేశాలతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మంకిడి రాజశేకర పోదెం కృష్ణ ప్రసాద్, కోటయ్య, ఏఎన్ఎం కల్పన పాల్గొన్నారు

అనారోగ్యంగా ఉంటే వైద్యశాలకు రావాలి

వాజేడు: ఎలాంటి అనారోగ్యం ఉన్నా ప్రజలు వైద్యశాలకు రావాలని మాతా శిశు సంరక్షణ వైద్యాధికారిని యోషిత అన్నారు. మండల పరిధిలోని ముత్తారం కాలనీలో గురువారం వైద్యశిబిరం నిర్వహించి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. రక్త హీనతతో బాధపడుతున్న గర్భిణిని ఏటూరునాగారం ఏరియా వైద్యశాలకు మెరుగైన వైద్యం కోసం తరలించారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, అనూష, కౌసల్య, వెంకటమ్మ ఉన్నారు.

ఆదివాసీ సదస్సును విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న చంద లింగయ్య

వెంకటాపురం(కె): భద్రాచలం డివిజన్ కేంద్రంలో ఆదివాసీ జాతీయ స్థాయి సదస్సును విజయవంతం చేయాలని గిరిజన అభ్యుదయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చందా లింగయ్య దొర అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అటవీశాఖ అతిథి గృహం ఆవరణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కుల కోసం, చట్టాల కోసం 1974 సంవత్సరంలో జాతీయ ఆదివాసీ గిరిజన సంఘం ఏర్పడిందని అన్నారు. ఆ సంఘం గోల్డెన్ జూబ్లీ సందర్భంగా డిసెంబర్ 26 నుంచి 28 వరకు ఉత్సవాను ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గిరిజన అభ్యుదయ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం పోరాటాల ఫలితంగానే ఆదివాసీ హక్కులు, చట్టాలు, పీసా చట్టం ద్వారానే ఆదివాసీలు అభివృద్ధి చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ, పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, నాయకులు పూనెం ప్రతాప్, అర్కె, నాగశంకర్, శ్రీను తదితరులు ఉన్నారు.

వరుస చోరీల కేసు ఛేదింపు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ మల్లేశ్, ఎస్సై అశోక్

గణపురం : మండలకేంద్రంలో 15 రోజుల క్రితం జరిగిన వరుస చోరీల కేసు పోలీసులు ఛేదించారు. ఒకే కాలనీలో రెండు రోజుల్లో 8 ఇళ్లలో చోరీకి పాల్పడి బంగారు, వెండి ఆభరణాలను అపహరించిన ఓ బాలుడి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు గణపురం పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిట్యాల సీఐ మల్లేశ్, గణపురం ఎస్సై అశోక్ వివరాలు వెల్లడించారు. మండలకేంద్రానికి చెందిన ఓ బాలుడు ఆన్‌లైన్ బెట్టింగ్, కోడి పందెలు, మద్యం సేవించడం వంటి జల్సాలకు అలవాటు పడ్డాడు. డబ్బులు లేకపోవడంతో తాము నివాసం ఉండే కాలనీలోనే ఇళ్లలో చోరీకి పాల్పడ్డాడు. తనపై అనుమానం కలగకుండా తమ ఇంట్లో కూడా చోరీ జరిగినట్లు తలుపులు, బీరువాను పగలకొట్టి నమ్మించాడు. వరుస చోరీల ఘటనపై పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో గురువారం మండలకేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో ఓ బాలుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. తన తండ్రి సౌదీ అరేబియాదేశానికి వెళ్లగా తన తల్లి గ్రామాల్లో స్టీల్ వ్యాపారం చేస్తోందన్నారు. ఇంట్లో తాను ఒక్కడే ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడుతున్నట్లు తెలిపాడు. డబ్బులు లేకపోడంతో తానే ఎస్‌కే చోటేమియా, అతడి కుమారులు ఎస్‌కె జానీ, ఎస్‌కె మొయినొద్దీన్ ఇళ్లతోపాటు ఎస్‌కె సలీం, ఎస్‌కె చాంద్‌పాషా, కనుకుంట్ల శైలజ, కనుకుంట్ల నరేశ్ ఇళ్లలో వరుస చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. దీంతో బాలుడి నుంచి 25 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ. 4500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ, ఎస్సై తెలిపారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి



ఎస్ఎస్ తాడ్వాయి: జెండా ఆవిష్కరిస్తున్న దేవేందర్



గోవిందరావుపేట: నినాదాలు చేస్తున్న మత్స్యకారులు



కన్నాయిగూడెం: లక్ష్మీపురంలో..



వాజేడులో..



ఏటూరునాగారం: మాట్లాడుతున్న ఆనంద్

ఎస్ఎస్‌తాడ్వాయి: ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ముదిరాజ్‌లు మహాసభ దశాబ్ది, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బొల్లు దేవేందర్ హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ.. ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం ఐక్యమత్యంగా పోరాడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు పిట్టల సారయ్య, సాదు చక్రపాణి, మండల అధ్యక్షుడు రంగరబోయిన జగదీశ్, నాయకులు సురేష్, రతన్, బుజ్జన్న, సమ్మయ్య, పాండవుల సాయి, మట్టుపల్లి నరేష్, డ్యాగల కిరణ్, రాజన్న, రవి, సతీష్, మహేందర్, రవీందర్, సుబ్బారావు, సదానందం, శ్రీను, సాంబయ్య, సురేశ్, రాములు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల పరిధిలోని పస్రా, గోవిందరావుపేట, చల్వాయి, మచ్చాపూర్ గ్రామాల్లో గురువారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ.. ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా రూ.వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలన్నారు.

కన్నాయిగూడెం: ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా లక్ష్మీపురంలో ఓడబలిజ కులస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో జెండా ఎగురవేసి సంబురాలు చేసుకున్నారు. మండలంలోని ఓడబలిజ కులస్తులు బలిజ సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోల శ్రీనువాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్సం హరావు, వినోద్, రమాకాంత్, రామయ్య, సతీష్, రాములు, రాంబాబు, రాజు పాల్గొన్నారు.

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో గురువారం ఓడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఓడబలిజ సేవా సంఘం మండల అధ్యక్షుడు గార నాగార్జున రావు మాట్లాడుతూ.. ఓడబలిజలు అందరు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అశోక్, సాంబశివరావు, మల్లికార్జున్‌రావు, ముత్తయ్య, డ్యానీ, నగేష్, రాకేష్, శ్రీశైలం, నరేష్, అఖిల్, తేజ, వెంకటేష్, ప్రసాద్ ఉన్నారు.

ఓడబలిజలకు ఉపాధి కల్పించాలి

ఏటూరునాగారం: ఓడబలిజ ప్రజలకు ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని ఓడబలిజ కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గార ఆనంద్ అన్నారు. గురువారం మండలంలోని రాంనగర్ గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారులను వృత్తిని ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, బుచ్చిబాబు, గార నీలం, గార శ్రీను, నాగేశ్వరావు, నాగేశ్వరావు, నాగేశ్వరావు, గాలిబ్, స్వామి, మల్లయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెర్చ్

పలిమెల: మూడు రోజులుగా పలిమెల రేంజ్ పరిధిలోని కామన్‌పల్లి సెక్షన్‌లో పులి కోసం అన్వేషణ కొనసాగుతుంది. ఫారెస్టు ఆఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. మూడు రోజుల తనిఖీల్లో పులి అనవాళ్లు, పాదముద్రలు కనిపించలేదని అధికారులు తెలిపారు. పలిమెల రేంజ్ పరిధిలో పూర్తిగా తనిఖీ చేశాకే పులి ఉందా.. లేదా అనే నిర్ధారణకు వస్తామని తెలిపారు.

హైనా పాదముద్రల గుర్తింపు..



పులి కోసం గాలిస్తుండగా పశువుల కాపర్లు పులిని చూశామని తెలపగా ఆ ప్రాంతంలో తిరుగుతుండగా హైనా పాదముద్రలు కనిపించినట్లు రేంజ్ ఆఫీసర్ నాగరాజు తెలిపారు. గతంలో మూడు, నాలుగు సంవత్సరాల క్రితం సర్వాయిపేట పంట చేలల్లో హైనా సంచరించనట్లు గతంలో అటవీ శాఖ అధికారులు తెలిపారు.

బ్యాంకర్లు భద్రతా చర్యలు పాటించాలి

టేకుమట్ల: ప్రతీ బ్యాంక్‌లో బ్యాంక్ అధికారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు పాటించాలని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని యూనియన్, ఏపీజీవీబీలో భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల వరంగల్ జిల్లా రాయపర్తి బ్యాంక్‌లో సుమారు రూ.10కోట్ల విలువ చేసే బంగారు నగలను దుండగులు అపహరించారన్నారు. కావున అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు బ్యాంక్ అధికారులు నిత్యం సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

సమ్మక్క–సారలమ్మ స్ఫూర్తితో పోరాటం



సమావేశంలో పాల్గొన్న తుడుం దెబ్బ నాయకులు

గోవిందరావుపేట: ఎస్టీల్లో వర్గీకరణ కోసం కమిషన్ వేసే వరకు ఆదివాసీలు సమ్మక్క–సారలమ్మ స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అన్నారు. మండల పరిధిలోని శ్రీనివాస కల్యాణ మండపంలో గురువారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ సమావేశం వట్టం ఉపేందర్, జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 22, 23 తేదీల్లో జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. వరంగల్, భూపాలపల్లి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీలను ఎన్నుకునే ప్రక్రియని పూర్తి చేయాలని అన్నారు. మహాసభలను విజయవంతం చేయడానికి ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలు పునిచ్చారు. జాతీయ కో కన్వీనర్ పోడెం రత్నం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు వట్టం కన్నయ్య, కోశాధికారి పూనెం బాలకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చింత కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ష శ్రీనివాస్, పూనెం శ్రీను, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వట్టం జనార్దన్, చందా మహేశ్, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు దుర్గారపు వీరభద్రం, చింత వెంకటేష్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

చిట్యాల: యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దని దానికి మూలంగా కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయని ఎంపీడీఓ జయశ్రీ, ఎస్సై ఎండీ.శాఖాన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నిర్మూలన మానవ సమాజానికి ఎంతో ముఖ్యమని అన్నారు. మనం అభివృద్ధి చెందాలంటే ప్రథమంగా ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే యువత ఏదైనా సాధించవచ్చని అన్నారు. డ్రగ్స్ మహామ్మారిని అందరం కలిసికట్టుగా తరిమికొట్టాలని అన్నారు. అనంతరం చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈఓ కొడెపాక రఘుపతి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఎంపీఓ రామకృష్ణ, ఉపాధ్యాయులు సదయ్య, నీలిమారెడ్డి రాజమౌళి, సదయ్య, ఫిజికల్ డైరెక్టర్ సాంబమూర్తి పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి



కాటారం: మండలంలోని దామెరకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లారం శివారులో నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరాలపై సీసీఎస్ సీఐ వెంకటేశ్వర్లు, స్థానిక పోలీసులు సంయుక్తంగా గురువారం దాడులు నిర్వహించారు. కోడి పందేలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. ఈ దాడిలో రూ.11వేల నగదు, 8 కోళ్లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకొని సురేందర్, సత్తయ్య, షాకీర్, శేఖర్, రేజేశ్, రాజబాబు, గోవర్ధన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వారిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు పేర్కొన్నారు.